## పనులు వేగవంతం



కేపీహెచ్‌బీ కాలనీలో పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 25 : రానున్న వర్షాకాలంలోపు డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం గోపాల్‌నగర్ నుంచి ముళ్లకత్వ చెరువు వరకు చేపట్టిన పైపులైన్ పనులను జలమండలి మేనేజర్ తో కలిసి పరిశీలించారు. కాలనీ 7వ ఫేజ్, ఆర్‌యూబీ చౌరస్తాలో పనులను పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలంలోపు పనులను పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## కూరగాయల ధరలు

కూకట్‌పల్లి ( కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు ) ఈ విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకర 35, బీర 35, క్యాబేజీ10, ఫ్రెంచ్ బీన్స్ 75, క్యారెట్ 19, కాలీఫ్లవర్ 18, దొండ 18, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 45, ఆలు 26, కీర 20, దోస 18, సోర 12, పొట్లకాయ 15, కంద 85, ఉల్లిపోరక 23, ఉల్లిగడ్డ 18, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటి (1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడి 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 60, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9 : 30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# ఉప్పెనలా..ఉప్పొంగిన ఉత్సాహం



కూకట్‌పల్లిలో బీఆర్‌ఎస్ మహాసభ కో– ఆర్డినేటర్లతో ఎమ్మెల్యే కృష్ణారావు



జగద్గిరిగుట్ట సమావేశంలో చలో వరంగల్ విజయవంతంపై మాట్లాడుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్

కేపీహెచ్‌బీ కాలనీ : వరంగల్, ఎల్కతుర్తిలో 27న నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు బీఆర్‌ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. శుక్రవారం కూకట్‌పల్లి క్యాంప్ ఆఫీస్‌లో డివిజన్ల కో –ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటిచెప్పి.. దేశ పాలకులను మెప్పించి.. ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్‌ఎస్ రజతోత్సవ పండుగకు ప్రజలు ఉవ్వెత్తున తరలి రావాలని.. తెలంగాణ జాతిపిత కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కొత్త గా ఏర్పడ్డ రాష్ట్రాన్ని దశాబ్ద కాలం పాలనలో కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన ఘనత తొలి సీఎం కేసీఆర్ దేనని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ.. డప్పు వాయిద్యాలతో తెలంగాణ జెండాలతో బీఆర్‌ఎస్ శ్రేణులు బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లాలని కోరారు. డివిజన్లో వారిగా కో–ఆర్డినేటర్లు బస్సులు, తాగునీరు, ఆహార వసతిని సమకూర్చాలని, రూట్ మ్యాప్‌ను వివరించి, ప్రజలను ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. మహాసభ విజయవంతం కోసం నియోజకవర్గ కో– ఆర్డినేటర్ సతీశ్ అరోరా పర్యవేక్షణలో డివిజన్ల వారీగా కో–ఆర్డినేటర్లు.. ఓల్డ్ బోయిన్‌పల్లి దినేశ్ నాయుడు, బాలానగర్ వీరాంజనేయ చారి, బొట్టు విష్ణు, ఫతేనగర్ మొలుగు తిరుపతిరావు, శ్రీనివాస్, మూసాపేట సర్వేశ్వరరావు (నాని) అల్లాపూర్ రావేషా, బాలాజీ నగర్ పాతూరు గోపి, కేపీహెచ్‌బీ కాలనీ జన్ను సాయి శ్రీనివాస్, కూకట్‌పల్లి సురేశ్ కుమార్, బేగంపేట రాధాకృష్ణ పనిచేయాలని సూచించారు. ముఖ్యనాయకుల సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

జగద్గిరిగుట్ట : ఉప్పొంగిన ఉత్సాహంతో ఉప్పెనలా తరలిరావాలని ఎమ్మెల్యే వివేకానంద్ బీఆర్‌ఎస్ శ్రేణులకు సూచించారు. రజతోత్సవ సమీక్షా సమావేశం శుక్రవారం జగద్గిరిగుట్టలో జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చలో వరంగల్‌కు జరుగుతున్న ఏర్పాట్లు వివరించి ఎలా వ్యవహరించాలో దిశానిర్దేశం చేశారు. పార్టీ పిలుపునకు స్పందిస్తూ నాయకులు ఒకే తాటిపై నిలవాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుల ఇంటి నుంచి భారీగా తరలివచ్చి సభ విజయవంతం చేయాలని సూచించారు. ముగ్దుం నగర్‌లోని పార్టీ దిమ్మె కు గులాబీరంగు వేసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, వేణు యాదవ్, జైహింద్, పాపిరెడ్డి, కాపు యాదవ్, విఘ్నేశ్, విఠల్, శంకర్, తిరుపతి,ప్రకాశ్, ఇందిర, శాంతి, మంజుల, జ్యోతి వరలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరండి

బాలానగర్ : ఈ నెల 27 న జరుప తలపెట్టిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ ఎం. నర్సింగ్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం హస్మత్ పేట చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి ఆటోలకు వాల్‌పోస్టర్లను అతికించారు. ఆయన మా ట్లాడుతూ.. సభకు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తొలి సీఎం కేసీఆర్ సారథ్యంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో అన్ని రంగాలు నీరుగారి పోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపి చైతన్య పరచడమే లక్ష్యమన్నారు. హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నర్సింగ్‌రావు

### వేలాదిగా రజతోత్సవ సభకు..

మియాపూర్ : బీఆర్‌ఎస్ ఆవిర్భవించి 25 ఏండ్లైన సందర్భంగా 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను దిగ్విజయం చేయాలని మియాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. డివిజన్ నుంచి వేలాదిగా తరలి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు స్వరాష్ట్ర సాధన లక్ష్యంగా ఏర్పడ్డ గులాబీజెండా లక్ష్యాన్ని సాధించి పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని తొలి సీఎం కేసీఆర్ అభివృద్ధి బాటలో నడిపించారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

రాబోయే రోజులలో అధికారం చేపట్టి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో కేసీఆర్ నడిపించడం తధ్యమని ఆయన స్పష్టం చేశారు. మియాపూర్ డివిజన్ నుంచి బీఆర్‌ఎస్ నాయకులంద లసమన్వయంతో పార్టీ శ్రేణులు అభిమానులతో కలిసి భారీసంఖ్యలో వాహనాలలో సభకు తరలి వెళుతున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం



కొండాపూర్, ఏప్రిల్ 25 : బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకల్లో భారీగా పాల్గొని విజయవంతం చేద్దామని శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు కుర్ల తిరుమలేశ్ అన్నారు. ఈ నెల 27న వరంగల్, ఎల్కతుర్తిలో ఏర్పాటు చేస్తున్న రజతోత్సవానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి సభలో పాల్గొనాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా కదలాలన్నారు.

## కుట్టుమిషన్ల పంపిణీ అభినందనీయం



కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు కుమారస్వామి, సుబ్బారావు

కేపీహెచ్‌బీ కాలనీ : మహిళలు స్వయంసమృద్ధి సాధించేందుకు.. శిక్షణ, కుట్టుమిషన్లను అందించడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ చెరుకు కుమారస్వామి, సెల్‌వెల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుబ్బారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు అందజేశారు. గతప్రభుత్వ హయాంలో మహిళల అభ్యున్నతికి కార్యక్రమాలు చేపట్టామని, రెండెకరాలు కేటాయించి మహిళా భవన్ కట్టించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సభ్యులు గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకుడు కచిన్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు చెంతకు అదృశ్యమైన బాలుడు



జీడిమెట్ల : అదృశ్యమైన బాలుడిని కొద్ది గంటల్లోనే జీడిమెట్ల పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాల ప్రకారం.. షాపూర్‌నగర్, హెచ్‌ఎంటీ సొసైటీలో నివాసం ఉంటున్న అనిల్, కళ దంపతుల కుమారుడు శివ శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి తప్పిపోయాడు. దీంతో పోలీసుల కంట కనబడిన బాలుడిని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు తీసుకవచ్చి వివరాలు ఆరా తీశారు. బాలుడి అదృశ్య విషయమై జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ మీడియా గ్రూపుల్లో షేర్ చేయడంతో బాలుడి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.



## అలరించిన కూచిపూడి ప్రదర్శన

కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మాదాపూర్ శిల్పారామంలో శుక్రవారం కళాకారుల ప్రదర్శన అలరించాయి. పద్మావతి ఆర్ట్స్ అకాడమీ, సూత్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ గురువర్యులు క్రాంతికిరణ్ శిష్య బృందం ప్రదర్శన అలరించింది. సహస్ర, లక్ష్మి, అమూల్య, అదితి, దేవంశీ, చర్విత, పర్ణిక, ప్రద్యుతి, వణ్మయి, వీక్షిత్ , వినమ్ర, విశాఖ, క్షీరజ, ఆరాధ్య ప్రదర్శించి మెప్పించారు.

## ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు వాయిదా


ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ప్రీ పీహెచ్‌డీ (పీహెచ్‌డీ కోర్స్ వర్క్) పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ తెలిపారు. పరీక్షలను ఈనెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు గతంలో ప్రకటించినప్పటికీ, సాంకేతిక కారణాల రీత్యా దానిని వాయిదా వేసుకున్నట్లు వివరించారు. పరీక్షలను తిరిగి నిర్వహించబోయే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వివరాలకు www. osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## లాంగ్వేజెస్ కోర్సుల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపరుకు రూ.10,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.





## మలేరియాపై అవగాహన

బాలానగర్ : దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన అవసరమని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు పద్మావతి అన్నారు. శుక్రవారం వినాయక నగర్‌లో మలేరియా నివారణ దినం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించడం తమ కర్తవ్యం అన్నారు. ఇంటి పరిసరాలలో దోమలు దరిచేరకుండా ఉండేందుకు ప్రతి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డాక్టర్ రాజలక్ష్మి, సూపర్‌వైజర్స్, హెల్త్ అసిస్టెంట్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం



జగద్గిరిగుట్ట : ఇంటి నుంచి వెళ్లిన బాలుడు అదృశమైన ఘటన జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. వారు తెలిపిన వివరాల మేరకు.. ఎల్లమ్మబండలో ఉండే నరసింహ ఫిష్ మార్కెట్లో పనిచేస్తాడు. అతడి మేనల్లుడు సాయికిరణ్ వారి ఇంట్లో ఉంటున్నాడు. 22న నరసింహ పనికి వెళ్లాడు. అతనికి సాయికిరణ్ ఫోన్ చేసి చేపలు అమ్మి వస్తానని ఇంటి నుంచి వెళ్లాడు. తిరిగి రాకపోగా..తెలిసిన వారిని వివరాలు అడిగినా ఆచూకీ దొరకలేదు. దీంతో అతడి మామ నరసింహ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్ : 11 కేవీ ఆదిత్య నగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం ఆదిత్య నగర్ శుభోదయం కాలనీ తులసినగర్, ప్రగతినగర్ రోడ్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, 11 కేవీ హెచ్‌ఎంటీ హిల్స్ ఫీడర్ పరిధిలో 9 – 9 :30 గంటల వరకు, వినాయక ఫీడర్ పరిధిలో 3:30 – 4 గంటల వరకు, కేపీ హెచ్‌బీ పీఎస్ ఫీడర్ పరిధిలో 9:30 –10 గంటల వరకు అడ్డగుట్ట రోడ్ నం.1 నుంచి 7 వరకు భాగ్యనగర్ ఫేజ్ టు , భాగ్యనగర్, సమతానగర్, జయ నగర్ కళా మందిర్ రోడ్ ప్రాంతాలు, భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో భాగ్యనగర్ మెయిన్ రోడ్‌లో 3:30 నుంచి 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు భాగ్యనగర్ ఏఈ శాబాజ్ తెలిపారు

## 29న వాహనాల వేలం పాట

కుత్బుల్లాపూర్ : 29 న ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ కుత్బుల్లాపూర్ సీఐ యాదయ్య తెలిపారు. ఆరు ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలకు పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు రెండు వేల రూపాయలు దరావత్తు చెల్లించి గుర్తింపు కార్డు తీసుకుని గోదావరి హోమ్స్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని, వివరాలకు 87126 58741 సంప్రదించాలని కోరారు.



## పహల్గావ్ మృతులకు నివాళి

పహల్గావ్ ఉగ్రదాడి ఘటనలో మృతి చెందిన వారికి ఎమ్మెల్యే వివేకానంద్, బీఆర్‌ఎస్ నాయకులు జగద్గిరిగుట్ట సభలో నివాళులర్పించారు. భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా ఉన్న దేశంలో విద్వేషాలను సహించేది లేదన్నారు. దాడి వెనుక ఉన్నవారిని కఠినంగా శిక్షించాలన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ.. కొవ్వొత్తుల ర్యాలీ



మియాపూర్ : కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పార్టీ శ్రేణులు



మియాపూర్ , ఏప్రిల్ 25 : కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం అల్విన్ కాలనీ డివిజన్ లోని మహంకాళి నగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి సతీశ్‌రావు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



కొండాపూర్, పహల్గాం ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ.. నల్లగండ్ల లోని అపర్ణ గ్రాండ్ డే గృహ సముదాయంలో కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. భారత్ మాతాకీ జై నినాదాలతో మహిళలు, సీనియర్ సిటిజన్లు, స్థానికులు పాల్గొని ఊరేగింపుగా తిరిగారు.



జగద్గిరి గుట్ట : ఉగ్రదాడులను నిరసిస్తూ ఐడీపీఎల్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు





బాలానగర్ : ఉగ్రదాడుల్లో 27 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. ఫతేనగర్ పైపులైన్ రోడ్లో స్థానికులతో కలిసి శాంతి ర్యాలీ నిర్వహించారు.

**PUBLIC NOTICE**

General Public is hereby informed that, my client **Smt.KASALA PADMA W/o Sri. K. Narasimha Reddy** entered into an Agreement of sale with **PADMESH KUMAR GADDAM S/o. Srinivas Rao Gaddam,** Represented by General Power of Attorney holder **Smt.GADDAM SWARNALATHA, W/o Srinivas Rao Gaddam to purchase** Residential Premises bearing H.No.8-7-170/61,62 and 63,Villa No.4 comprising of Ground, First and Second Floor with a builtup area of 3034 Sq.fts., on land bearing Sy No.38/A, Admeasuring 166.66 Sq.yds., situated at Shanker Enclave, Old Bowenpally, GHMC Kukatpally, Balanagar Mandal, Medchal-Malkajgiri District and paid substantial amount as advance sale consideration. If any person(s) or authorities having any objection, rights, title or whatsoever in respect of said property transaction, may contact the undersigned with supported documents in writing, within 7 days from the date of this public notice and any claims made thereafter will not be entertained and deemed to be waived-off and my clients will proceed for registration.

**Sd/- M/s. M.N.R.LAW FIRM**
**MARRI NARENDER REDDY,** B.A.B.L(Spl),PG-Cyber Law
**M.SUJATHA REDDY, B.A.LL.B,** M.Ed,,M.S.W,, F.C. ,
Advocates,
High Court of Telangana,
24, Soujanya Colony, Bowenpally,
Sec-bad, Ph:9394759735,9491673257
Email:marrireddygloballawfirm@gmail.com

**PUBLIC NOTICE**

This is to inform the General Public at large that my client Mr. N Praveen Bhargav, S/o. Murali Mohan, Aged about 35 years, Occ: Service, R/o. Residential House No. 1995, situated at HUDA Layout Plan of BHEL MIG Colony, Nallagandla Village, Serilingampally Mandal, Ranga Reddy District, Telangana State, is intending to raise loan facilities from IDFC First Bank Limited, Banjara Hills Branch, Hyderabad, by way of creating charge on his immovable property viz., Residential House No. 1995, constructed on Plot No. 1995, admeasuring 223.43 Sq.Yds. or 186.43 Sq.Mtrs. in Sy.No. 26 and 401 to 412, situated at HUDA Layout Plan of BHEL MIG Colony, Nallagandla Village, Serilingampally Mandal, under GHMC Serilingampally Circle Ranga Reddy District, Telangana State.

If any person/s, institution/s. etc., having any kind of right, title, interest, charge, demand, claim or objections of what so ever nature, over the Schedule mentioned Property or any part thereof, shall contact the undersigned with written representation along with all the original documentary evidence within Seven (7) days from the date of publication of this notice, failing which my client shall presume that there are no claims, charges, objections, litigations of what so ever nature over the Schedule mentioned property and my client will proceed further, complete the documentation including creation of equitable mortgage and avail the loan facilities from the said bank. The objections or claims of what so ever nature, if any received thereafter shall not be entertained under any circumstances and shall be deemed to have been waived.

**SCHEDULE PROPERTY**

All that the Residential House No. 1995, constructed on Plot No. 1995, admeasuring 223.43 Sq.Yds. or 186.43 Sq.Mtrs. in Sy.No. 26 and 401 to 412, situated at HUDA Layout Plan of BHEL MIG Colony, Nallagandla Village, Serilingampally Mandal, under GHMC Serilingampally Circle Ranga Reddy District, Telangana and bounded as under: North: BHEL MIG-1976, South: Road, East: BHEL MIG-1996, West: BHEL MIG-1994.

**B. HARINATH RAO, N. SRIDEVI, Advocates**
Flat No. 620, H.No. 16-11-22/A, Gyandeep Towers, Opp. More Super Market, Moosarambagh, Malakpet, Hyderabad-500 036 (TS), **Mob. No. 9849888058.**